

బద్వేలు సుమిత్ర నగర్ నందు ఉండే జామియా ఫైజుల్ ఉలుమ్ మదరసా నందు అధ్యాపకులు మరియు విద్యార్థులు , విద్యార్థినీలు ల ఆధ్వర్యంలో 79,వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 16 ఆగష్టు 2025


## లంకమలలో యువకుల గల్లంతు

బద్వేలు, ఆగస్టు 15, ప్రభాతవార్త



బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలము పరిధిలోని లంక మల్ల కోనేరులో ఒక వ్యక్తి గల్లంతైనట్లు సమాచారం. వివరాలలోకెళితే మైదుకూరుకు చెందిన నలుగురు వ్యక్తులు శుక్రవారం లంకమల్ల అటవీ ప్రాంతంలో సరదాగా ఈతకు వెళ్లారు. అనంతరం నీటిలో మునిగి ముగ్గురు మాత్రమే బయటకు వచ్చారు నాల్గవ వ్యక్తి అయిన హబీబుల్లా (36) మునిగి తిరిగి బయటకు రాలేదని తోటి స్నేహితులు తెలిపారు. ఈ మేరకు అట్లూరు పోలీసు మరియు ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. అలాగే స్థానిక తహసిల్దారు అక్కడికి చేరుకుని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు రాత్రి సమయం కావడంతో ఇబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# వైభవోపేతంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**రాయచోటి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
శుక్రవారం ఉదయం రాయచోటి నందలి స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండులో అత్యంత వేడుకగా... కన్నుల పండువగా ప్రారంభమైన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.ఈ వేడుకలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.00 గం.లకు జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడులతో కలిసి పెరేడ్ మైదానాన్ని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు సందేశమిచ్చారు.అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.

**స్వాతంత్ర సమరయోధులకు ఘన సత్కారం**

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం ఉదయం రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో.. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామాత్యులు మరియు జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా సన్మానం చేశారు.

**కడప కలెక్టరేట్ ఆగస్టు 15, ప్రభాతవార్త:**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు పెరేడ్ ప్రాంగణంలో పోలీసు పటాలాల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్, మంత్రి తోపాటు.. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ వున్నారు.

ఎప్పుడయినా అనుకోకుండా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటి నుండి రక్షించుకునేందుకు, అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేలా అగ్నిమాపక శాఖ చేసిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి... ఫోటో షూట్ కార్యక్రమం అనంతరం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా.. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథులు మెమెంటోలు మరియు ప్రశంస్రా పత్రాలను అందించి.. వారితో ఫోటోలు దిగారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా.. శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్.. జిల్లా కలెక్టరు డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పి ఈజీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్ లతో కలిసి 9,958 యూనిట్లకు సంబంధించి 76,391మంది లబ్ధిదారులకు రూ.830.25 కోట్ల ఆస్తులను పంపిణీ చేశారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ గీతంతో ముగించిన రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జేసి అదితిసింగ్.















రాయచోటి gst అధికారి హేమవతి











## ఉచిత బస్సు ప్రయాణం అమలుకు శ్రీకారం

**రాయచోటి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

"సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి) హామీ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం రాయచోటి బస్టాండ్ ప్రాంగణంలో మంత్రి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో.. ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీలలో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో ప్రయాణించవచ్చున్నారు. ఆర్టీసీలోని మొత్తం 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చని మంత్రి తెలిపారు. మహిళలు ప్రయాణాలకు అయ్యే ఖర్చును ఇతరత్రా ఉపయోగాలకు వినియోగించుకోవచ్చున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవసరం మేరకు భవిష్యత్తులో పల్లె వెలుగు కొత్త ఎసి బస్సుల్లో కూడా ప్రయాణించేందుకు వీలుగా ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సర కాలంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు.విద్యార్థుల తల్లులకు తల్లికి వందనంతో పాటు దీపం2లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని తెలిపారు. ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మహిళలు రథసారదులుగా ఉండాలన్న ఉద్దేశంతో మహిళల అభివృద్ధి కోసమే అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు. ఎవరిపై ఆధారపడకుండా డ్వాక్రా సంఘాల మహిళలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడే నిర్ణయం తీసుకొని ఆర్థిక స్వావలంబన కల్పించారన్నారు. నెల నెలా 4,000 రూపాయలు పెన్షన్ మంజూరు చేసి నిరుపేదలకు మెరుగైన జీవనోపాదులు కల్పించామన్నారు. మహిళలకై ఉద్దేశించిన పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మహిళలను కోరారు. అనంతరం మంత్రి బస్సులకు పూజాది కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ ఇచ్చి మహిళా మణులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ర్యాలీగా బంగ్లా సర్కిల్ వరకు నడుచుకుంటూ వచ్చి బస్సులను కదిరి, కడప తదితర ప్రాంతాలకు ప్రయాణింప చేశారు.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మాట్లాడుతూ ఉచిత ప్రయాణ స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేసిందన్నారు.ఈ పథక అమలు కోసం ఏడాదికి రూ.1,942 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించనుందన్నారు. ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. మహిళా ప్రయాణికుల పట్ల సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఏవిధమైన ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, జాగ్రత్తగా విధులు నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, డిపో మేనేజర్ రాము తదితరులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మలమడుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



ఎందరో మహనీయులు బ్రిటీష్ వారితో పోరాడి తమ ప్రాణాలు సైతం త్యాగం చేసి సాధించిన త్యాగఫలమే నేటి భారతదేశ స్వాతంత్ర్యమని అలాంటి మహనీయులకు ప్రతి ఒక్కరూ కొనియాడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రి నందు, పీఆర్ హైస్కూలు, భాజపా కార్యాలయం, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల నడుమ అభివృద్ధి చెందిన దేశాల స్థానంలో భారతదేశం 4వ స్థానంలో ఉందని ఆ స్థానాన్ని 3వ స్థానంలోకి తెప్పించేందుకు ప్రధాని మోదీ ప్రపంచ దేశాలతో ఎన్నో సంప్రదింపులు జరిపి పెట్టుబడులు రాబట్టి దేశాన్ని ముందంజలో నిలపాలని అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. ప్రధాని నేతృత్వంలో భారతదేశంలో వివిధ ఫ్యాక్టరీలతో విద్యా ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలతో సంపాదించిన స్వాతంత్ర్యం ప్రస్తుతం మోదీ చేస్తున్న అభివృద్ధి వలన భారత దేశ ఖ్యాతి ప్రపంచ దేశాల్లో తెలియాలని సూచించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో పారిశ్రామికంగా స్టీల్ ప్లాంటు, సోలార్ ఫ్యాక్టరీలు, సిమెంటు ఫ్యాక్టరీలు మరింతగా విస్తరించి వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు జిల్లా నలుమూలల నుంచి ఎక్కడి నుంచి ఎక్కడికైనా సునాయాసంగా ప్రయాణించేందుకు నాణ్యమైన రోడ్డు మార్గాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీఎం నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి నాణ్యమైన విద్యాబుద్ధులు చదివి రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో మంచి ఉద్యో గాలు సంపాదించి రాష్ట్ర ఖ్యాతిని దేశం నలుమూలలా విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డా.రఫీక్ పాషా, మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శివమ్మ, కౌన్సిలర్లు ఎన్డీఏ కూటమి నాయకులు టీడీపీ నాయకులు, ప్రజలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాన్స్ హైస్కూల్ విద్యార్థులు పిరమిడ్ అకారంలో పలు రకాల విన్యాసాలు చేసి అలరించారు.

## స్త్రసీ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే, తెదేపా ఇన్‌ఛార్జి

**జమ్మలమడుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పాత బస్టాండులో సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తిపథకాన్ని జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, ఆర్టీసీ సిబ్బంది, పోలీసు అధికారులు, ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ సైనికులకు సన్మానం

**దువ్వూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గతంలో ఆర్మీలో సైనికులుగా పనిచేసి పదవి విరమణ చేసిన సైనికులకు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి వారిని సన్మానించారు. దువ్వూరులో జరిగిన ఓ కార్యక్రమంలో 5మంది మాజీ సైనికులను సన్మానించి వారు చేసిన సేవలను తెలియజేశారు. అలాగే దేశ స్వతంత్రం కోసం అనేక మంది త్యాగాలు చేశారని ఆ త్యాగల ఫలితమే ఈరోజు స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. సన్మాణించిన వారిలో దువ్వూరుకు చెందిన రామచంద్రుడు, హరికృష్ణ, కంభగిరి యాదవ్, బాషా, జయకృష్ణలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్ర రెడ్డి, ఓబుల్ రెడ్డి, మురళి, బాషా తదితరులు పాల్గొన్నారు.

## సూపర్6లో స్త్రీశక్తి పథకం సూపర్...!!..

**కడప కలెక్టరేట్ ఆగస్టు 15, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమలు చేస్తున్న "స్త్రీ శక్తి పథకం" సూపర్ అని, ఈ పథకం మహిళలకు మరింత రెట్టింపు స్వేచ్ఛను ఇస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ అభివర్ణించారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్త్రీ శక్తి" పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ప్రారంభం అయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రత్యేకంగా అలంకరించిన పలు బస్సులకు రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా.. అనంతరం స్త్రీ శక్తి పథకంలో భాగంగా జిల్లాలో మొట్టమొదటగా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని.. కడప ఎమ్మెల్యే ఆర్. మాధవీ రెడ్డి సద్వినియోగం చేసుకున్నారు. .. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఏపీఎస్ ఆర్టీసి కి చెందిన సిటీ, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు పూర్తి ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ స్త్రీ శక్తి పథకానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో భాగంగా మహిళలు 5 రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులతో పాటు సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీలలో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు.ఖిస్త్రీ శక్తిఖి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.62కోట్ల మంది మహిళలు లబ్ధి చేకూరుతోందన్నారు. కేవలం మహిళలకే కాకుండా.. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాన్ని ట్రాన్స్‌జెండర్లకు సైతం వర్తింపజేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు.



## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బ్రహ్మంగారిమఠం ఆగష్టు 15 ప్రభాత వార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల లోప్రభుత్వ ప్రైవేట్ కళాశాల పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా దిప్యూటి తహసీల్దార్ జాన్సన్ ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఇంచార్జ్ ఎంపీడీవో మల్లికార్జున, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ పోలీస్ లు, ప్రభుత్వ వైద్యశాల లో వైద్యాధికారి సంపత్ కుమార్ మరియు ఆరోగ్య సిబ్బంది,సొసైటీ కార్యాలయంలో నూతన సొసైటీ చైర్మన్ సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, పూజ శివ యాదవ్ , టి జి పి సబ్ డివిజన్ 1 లో ఏ ఈ ఈ ముద్దం నాగేశ్వర్ రావు సిబ్బంది, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. వచ్చిన వారికి మిఠాయి పంపిణీ చేశారు.అనంతరం కళాశాల్లో పాఠశాల లోక్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం



ప్రశంసా పత్రం అందుకుంటున్న సిసి శ్రీనివాసులు రెడ్డి

రాయచోటి, ఆగస్టు 15 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా ఆర్డీవో ఆఫీస్ సీసీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు రెడ్డి సేవలకు గుర్తింపుగా ప్రశంస లభించింది 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోనే జిల్లా పోలీస్ పేరెడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో ఆయనకు ఈ గుర్తింపు లభించింది ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చేతుల మీదుగా శ్రీనివాసులు రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు పెద్దపీట



చిట్వేలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా "స్త్రీ శక్తి" ని అమలు చేసి మహిళలకు పెద్దపీట వేశారని స్థానిక కూటమి నాయకులు కాకర్ల సుబ్బరాయుడు,బాలు రామాంజనేయులు నాయుడు,యువ నాయకులు కాకర్ల నాగార్జున, న్యాయవాది నాయిని బాలాజీలు అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ కార్యక్రమాన్ని బస్‌స్టేషన్ ప్రాంగణంలో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళలు,బాలికలు, ట్రాన్స్ జెండర్లకు సైతం ఈ సేవలు ఉచితమన్నారు. కార్యక్రమంలో మన్నూరు సుదీర్ రెడ్డి,వెంకటేష్ రాజు,శంకర్ రాజు, చక్రవర్తుల సుబ్బరాజు,మోసాటి సుబ్రహ్మణ్యం,మెకానిక్ చంద్రమోళి, ఏదోటి శివ శంకర్, మన్నూరు వెంకటేశ్వర్లు,పగడాల వెంకటేష్, తుంగా దినేష్, కాకర్ల నాగార్జున, దేరంగుల వెంకటేష్, రాయన సుబ్బారాయుడు, న్యాయవాది శివ, మాచిన సుబ్బరామయ్య మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల

బద్వేల్ ఆగస్టు15 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ది నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ కడప జిల్లా వైస్ చైర్మన్ చలమల వెంకట సుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీ బచ్చల సురేష్ బాబు, సెక్రటరీ గండికోట శివ కుమార్‌తో పాటు BVS ట్రాన్స్‌పోర్ట్ యజమాని బచ్చల రమణయ్య, బచ్చల వెంకట సుమన్ బాబు మరియు బోరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌ను బద్వేల్‌లో కలిసే అవకాశం లభించింది. ఈ సమావేశం పరస్పర గౌరవం, ఐక్యత మరియు వినియోగదారుల హక్కులు, రవాణా హక్కుల పట్ల కట్టుబాటు అనే భావాలను ప్రతిబింబించింది.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బద్వేల్ ఆగస్టు15 ప్రభాతవార్త

బద్వేల్ స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల యందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల మువ్వన్నెల పతాకాలతో అలంకరించారు. విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో ఎంతో అందంగా ముస్తాబయ్యారు. దేశభక్తి గేయాలకు విద్యార్థులు వేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారాయణ పాఠశాల ఏజీఎం నజీర్ అహ్మద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ ముఖ్య విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే మన స్వాతంత్రం అని ఆ మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీఎం నజీర్ అహ్మద్, ప్రిన్సిపల్ కిషోర్, అకడమిక్ డీన్, వైస్ ప్రిన్సిపల్, ఏ ఓ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం.

తొండూరు ఆగస్టు 15 ప్రభాతవార్త :



మల్లెల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కమిటీ చైర్మన్ శ్రీనివాసులు మరియు పాఠశాల హెడ్మాస్టర్ సుధాకర్ విద్యార్థులు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు బహుమతి అందజేసిన స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసులు విద్యార్థులకు స్కూల్ తరఫున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 5000 ,3000 ,2000 అందజేసిన స్కూల్ హెడ్ కోనేటి సుధాకర్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారతదేశంలో నలుమూలల ఈ సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు.

## ఉత్తమ సేవలు





రాజంపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త

రాజంపేట డివిజన్లో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట సబ్ కలెక్టర్ అలాగే వివిధ శాఖల అధికారులకు రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అవార్డులను అందజేశారు. రాజంపేట డివిజన్లో ఉత్తమ సేవలందించిన రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నికి సబ్ కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే రాజంపేట డివిజన్లో ఏపీఎస్పీడీసీఎల్ కన్స్ట్రక్షన్ విభాగంలో పనిచేస్తున్న శశిధర్ రాజుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉత్తమ అవార్డును అందజేశారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి



రామాపురం ఆగస్టు15 ప్రభాతవార్త

రామాపురంలో శుక్రవారం గౌతమ్ స్కూల్ ఆధ్వర్యంలో వైభంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా గౌతమ్ కేరళ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ షఫీ మద్దిరేవుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల వేషధారణ చూడడానికి ప్రజలు పలు గ్రామాల నుంచి తరలివచ్చారు. గ్రామ నాయకుల సహకారంతో సమరయోధుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరమూ నడచి దేశాభివృద్ధికి కృషి చేద్దామని ఆ పాఠశాల యజమాన్యం రవికుమార్ రెడ్డి. పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఫలాలుఅందరికీ దక్కి, సామాజిక పరంగానూ, విద్యాపరంగాను అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రతిభకు పట్టం...ఓబులవారిపల్లెకు పత్రాల. పంట..

ఓబులవారిపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలానికి ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ఎస్సై మహేష్ మరియు మండల వెలుగు ఏపీఒ మల్లికార్జున రాజు తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కార్తికేయ కు వారి వారి ప్రతిభను గుర్తించి ప్రజా సమస్యలు పరిష్కారంలో మెరుగైన సేవలు అందించినందుకు రాష్ట్ర నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ల వారి ముగ్గురికి ప్రశంసా పత్రాలు అందజేశారు ప్రతిభకు పట్టం కట్టారు ఇలాగే ప్రజాసేవలో రాణిస్తున్న పలువురికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మైదుకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట జాతీయ జెండా వందనం కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ నిర్వహించారు. అనంతరం తన స్వాగత ఉపన్యాసంలో అనేకమంది దేశభక్తులు స్వాతంత్ర్య సమరంలో చేసిన త్యాగాలను స్మరించారు. అలాంటి జాతీయ సేవా తత్వాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంగ్ల విభాగం అధ్యాపకులు రాధా రామ్ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్‌కు ప్రశంసా పత్రం

పీలేరు ఆగస్టు 15 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో కలికిరి పోలీస్ డిపార్ట్మెంటులో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్‌కు రాష్ట్రమంత్రి రాంప్రసాద్ రెడ్డి ,జిల్లా ఎస్పీ విద్యాసాగర నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ఉన్నతాధికారులు ఆదేశించిన విధంగా క్రమశిక్షణతో పోలీసు శాఖలు విధులు నిర్వహించినందుకు ప్రశంసాపత్రాన్ని అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. తమను ఎంపిక చేసినందుకు పోలీసు శాఖకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఆయన తెలియజేశారు.

## సిద్ధవరం సిపాయికి నిలువెల్లా దేశభక్తి

పెనగలూరు ఆగస్టు 15 ప్రభాతవార్త



మండల పరిధిలోని దిగువ సిద్ధవరం గ్రామానికి చెందిన మిలిటరీ మాజీ సిపాయి ఈరి జీవరత్నం , జీవరత్నమ్మ దంపతులునిలువెల్లా దేశభక్తి కలిగి ఉన్నారు. ఏడాదిలో రెండుసార్లు వచ్చే స్వాతంత్ర దినోత్సవం నాడు గణతంత్ర దినోత్సవం నాడు తన కుటుంబ సభ్యులతో పాటు పలువురిని తన వ్యవసాయ పొలంలోగల కుటీరం వద్దకు ఆహ్వానించి ప్రత్యేకంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గొప్పగా జెండా పండుగను జరుపుకుంటున్నారు. ఈ ఏడు కూడా శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ముద్దనూరు.ఆగస్టు15. ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఇతర పాఠశాలలు ,కళాశాలలో, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థులకు మాజీ చీఫ్ సెక్రటరీ కె ఎస్ జవహర్ రెడ్డి ఆదేశాల మేరకు రిటైర్డ్ సైంటిస్ట్ దివాకర్ రెడ్డి, డాక్టర్ రాముని రెడ్డి సూచనల మేరకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

## చంద్రబాబు పాలనలో స్వేచ్ఛ స్వాతంత్రం కోల్పోతున్న ప్రజలు

ప్రొద్దుటూరు ఆగస్టు 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజాస్వామ్యం పరిహాసమయిందని ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రాలు కోల్పోయారని ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఎన్నికల తీరే నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు హరింప చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకునేలా రక్షించాల్సిన పోలీసులే దగ్గరుండి ఓటర్లను అడ్డుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చారని ప్రజలు ఓట్లు వేస్తారని నిలదీశారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడమే తప్ప ప్రశ్నించే వారిపై కేసును నమోదు చేసి జైలుకు పంపడమే ఓటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ మోసాన్ని ఈవీఎంల ద్వారా జరిగిన మోసాన్ని ప్రజలు గమనించి రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న ఏఈ, డీఈఈ





ప్రొద్దుటూరు ఆగస్టు 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ వ్యవస్థ ( ఏపీఎస్పీడీసీఎల్) ప్రతి సంవత్సరం ఆగస్టు 15న ఉత్తమ నైపుణ్యాలను, సేవలను కనబరిచిన తమ సిబ్బందికి కడప విద్యుత్ శాఖ వారు అవార్డులను ప్రధానం చేస్తూవస్తున్నది. ఈ సంవత్సరం జిల్లాలో ప్రొద్దుటూరు డివిజన్ కి సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిలో ప్రొద్దుటూరు నార్త్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ జబ్బార్ ఉత్తమ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎంపికయి అవార్డు అందుకున్నారు. అలాగే ప్రొద్దుటూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న మార్తల రవీంద్రశ్రీనివాసుల రెడ్డి ఉత్తమ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవార్డ్ అందుకున్నారు. అవార్డులు అందుకున్న డీఈఈ రవీంద్రశ్రీనివాసులరెడ్డి ఏఈ జబ్బార్ లను ప్రొద్దుటూరు ఈఈ రమణారెడ్డి మరియు జమ్మలమడుగు, ఎర్రగుంట్ల డీఈఈ లు రాజగోపాల్ , కిరణ్ కుమార్ లు మరియు ఏపియస్పిడిసిఎల్ సిబ్బంది అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వీరపునాయునిపల్లి, ఆగస్టు 15 ; ప్రభతవార్త;

వీరపునాయునిపల్లి మండలంలోని 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం జాతీయ గీతం ఆలపించారు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ బి లక్ష్మీదేవి జాతీయ జెండాను ఎగరవేశారు అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీపీ రఘునాథరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు పోలీస్ స్టేషన్ నందు ఎ జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆల్బదర్ మసీద్ లో స్వాతంత్ర్య వేడుకలు



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

రాజంపేట ఆల్బదర్ మసీదులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. జాతీయ జెండాను ఎగురవేసిన. కమ్యూనిస్టు నాయకులు చిట్వేల్ రవికుమార్, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి దండు మణి. ఈ సందర్భముగా అల్బదర్ మసీదు, కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా. జాతీయ గీతాన్ని ఆలపించారు. మసీదు అధ్యక్షులు గండికోట గుల్జార్ భాష, సయ్యద్ బాబు భాయ్లు మాట్లాడుతూ భారతీయ. జాతీయ సమగ్రత గురించి విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అడిషనల్ పీపీ నిజాం జాని, సిఐడబ్ల్యూఎస్ నామతుల్లా, షేక్ నజీర్ భాష, మసీదు కమిటీకి చెందిన ఆరిఫ్ అల్తాఫ్, షఫీ ఉల్లా ఖాన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు సంజీవయ్య. ఎన్జీవో నాయకులు రామాంజనేయులు. ప్రముఖ దళిత న్యాయవాది జానీ, ప్రభాకర్, దౌలత్ భాష దళిత నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యత పెరిగింది వృత్తిరీత్యా ప్రజలకు సేవలందిస్తా..

సుండుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :



స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసారు. అందులో భాగంగానే సుండుపల్లి ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ఎస్ఐ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల చేత ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని దీంతో బాధ్యత మరింత పెరిగిందని వృత్తిరీత్యా ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

ఖాజీపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:





ఖాజీపేట మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లోనూ, ప్రజానీకం తమ గృహ, వ్యాపార సముదాయాల్లోనూ తిరంగ జెండాను ఎగురవేశారు. రావులపల్లి సర్పంచ్, ఖాజీపేట మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పైడేల శివరామిరెడ్డి సచివాలయంలో జెండాను ఎగురవేసి జెండావందనం గావించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాపిన అమరవీరులకు నివాళులర్పించి స్వాతంత్ర్య సంగ్రామ యోధుల జీవనచరిత భావితరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. తదనంతరం గ్రామప్రజలకు, సచివాలయ సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. ఖాజీపేట మండల పరిషత్ ఆఫీసు నందు ఎంపిడివో దివిజ సంపతి తన సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో కలసి జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ నందు సీఐ మోహన్ తన సిబ్బందితో కలిసి జెండాను ఎగురవేశారు. స్థానిక సాయితేజ పాఠశాల, విజేత పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాల, రైన్ బో పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సంగ్రామ నినాదాలతో పట్టణం మొత్తం కలియతిరుగుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## మహనీయుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య దినోత్సవం



బద్వేలు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నంసింహారెడ్డి ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే డా।। సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపాలస్వామి, సాయిక్రిష్ణల చేతుల మీదుగా పతకాన్ని ఆవిష్కరించారు.ఆ నాడు ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్యం, బిజ్జం రమణ,చెన్నయ్య, అనిల్‌కుమార్, పెద్ది, కౌన్సిలర్లు మితికాయల సునీత, నాగిరెడ్డి, గానుగపెంట సమతతో పాటు మున్సిపల్ ఏఈలు, డిఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆవోపా, వాసవి-వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో...



బద్వేలు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం అవోపా కమిటి అధ్యక్షులు రెడ్డెయ్య, సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు, వనితాక్లబ్ అధ్యక్షులు చింతకుంట ధనలక్ష్మి , వాసవిక్లబ్ అధ్యక్షులు సిద్దయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, కోదండ రామస్వామి దేవాలయం అధ్యక్షులు



పేర్ల జనార్ధనరావుతో పాటు పలువురు ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మగాంధీ, పొట్టి శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురికి స్వీట్లు పంపిణీ చేసి పలువురికిస్వాంతత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీటు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

**త్యాగాలు మరువలేనివి:**

దేశంకోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి లక్ష్యమని ఆర్యవైశ్యవర్తక సంఘం మాజీ అధ్యక్షులు కేవి.సుబ్బారావు, కొలిశెట్టి నాగరాజు, దర్శి వెంకటేశ్వర్లు, సత్యంతో పాటు పలువురు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మగాంధి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం వారు మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలితమేనన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుల అడుగు జాడలలో నడవాలన్నారు.

## తరగతి గదులలోనే దేశభవిష్యత్తు



బద్వేలు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త ::

దేశంకోసం ప్రాణాలర్పించిన మహనీయులను ప్రతి విద్యార్థి స్మరించుకోవాలని అర్బన్ సీఐ రాజగోపాల్ అన్నారు. శ్రీ సరస్వతి శిశుమందిరంలో జరిగిన 79వ స్వాత ంత్ర్య దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా అర్బన్ సీఐ రాజగోపాల్ హాజరయ్యారు. ముందుగా వారి చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే కష్టపడి చదువుకోవాలన్నారు. దేశభవిష్యత్తు తరగతి గదులలోనే తయారవుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవఅధ్యక్షులు కేవి.సుబ్బారావు, కొండపల్లి సుభాష్, ప్రధాన కార్యదర్శి పెద్ది సుధాకర్ , కార్యదర్శిబోలా నారాయణ, సత్యం, రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, బాల రోశయ్య, టీచర్ నాగార్జున, సిరిగిరి వెంకటేష్, పెద్ది వెంకటసుబ్బయ్య, సరస్వతి శిశుమందిరం పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని పిల్లలకు బహుమతులు అందించారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

లక్కిరెడ్డిపల్లి : ఆగస్టు 15 ప్రభాతవార్త



79 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని శుక్రవారం పాడవాడిలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. లక్కిరెడ్డిపల్లె సివిల్ కోర్టు జడ్జి నందు జడ్జి భరత్ కుమార్ , ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.ఎం.డి. షఫీనాయక్, తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ క్రాంతి కుమార్, పోలీస్ స్టేషన్ నందు సీఐ కొండారెడ్డి, కమ్యూనిటీ ఆసుపత్రి నందు అభివృద్ధి కమిటీ చేర్మెన్ వెంకట్రామ రాజు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, విశ్వభారతి పాఠశాల నందు డైరెక్టర్ రామచంద్రయ్య, కరెస్పాండెంట్ రఘునాథరాజు, కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు సబ్ రిజిస్టర్ ఆంజనేయులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నందు మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

## భాష్యం పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

బద్వేల్ అర్బన్, ఆగస్టు 15 , ప్రభాత వార్త

బద్వేల్ పట్టణంలోనీ మైదుకూరు రోడ్డు నందు శ్రీ భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల కరస్పాండ్ కుంచాల వెంకటసుబ్బారెడ్డి అందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని. ఒక పండుగలాగా ప్రతి భారతీయుడు జరుపుకుంటారన్నారు. స్వాతంత్రం కోసం ఎందరో మహావీరులు వారి ప్రాణ సైతం త్యాగం చేశారు స్వాతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అలాగే ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగింది బాల, బాలికలు కృష్ణుడు, రాధా గోపిక వేషధారణతో అందర్నీ ఆకట్టుకోవడం జరిగినది. శ్రీకృష్ణుని వృత్తాంతం వివరిస్తూ ధర్మం నిజాయితీ పిల్లలకు అవగాహన నిర్వహించారు భగవద్గీత పదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేసిన భగవంతుని శ్రీకృష్ణుడు అని తెలియజేశారు. అనంతరం పిల్లలకు ఆట పోటీలు నిర్వహించిన గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంతుల్లా మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు ,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం.



రాజుపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మనోహర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై కత్తి వెంకటరమణ, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రామస్వామి రెడ్డి లు శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకమును ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు జాతి ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్ డి షాకిర్ అలీ ఖాన్, ఎంపీటీసీ సభ్యులు శివనాగిరెడ్డి, హుస్సేన్ రెడ్డి, ఏఎస్ఐ సిద్దయ్య, మస్తాన్ వలి, అశోక్ కుమార్ మరియు ఆయా కార్యాలయాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ పోరాటం మరువరానిది.



రాజుపాలెం, ఆగస్టు15, ప్రభాతవార్త.

మండల విద్యాశాఖ కార్యాలయంలోని జాతిపితమహాత్మా గాంధీ విగ్రహమునకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల ఉపాధ్యక్షుడు వెలవలి నారాయణరెడ్డి, ఎంఈఓ రామస్వామి రెడ్డిలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం చేసి మన భారతదేశమునకు స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ మన జాతిపితంగా నిలిచాడని వారు కొనియాడారు. ప్రతి ఒక్కరు స్వాతంత్రం కోసం పోరాడి వారి జీవితాలను త్యాగం చేసిన మహనీయులు నెరవేరాలంటే భారత రాజ్యాంగంను గౌరవించడంతోపాటు మనం హక్కులను ఏ విధంగా పొందుతున్నామో మన బాధ్యతను కూడా అలాగే నిర్వర్తించి గొప్ప భారతదేశంగా గుర్తింపు తీసుకురావాలని కోరారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని మరువలేము



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :

దేశానికి స్వాతంత్రం తెచ్చిన సమరయోధులను మరువలేమని ప్రొద్దుటూరు కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సగల చంద్రశేఖర్, కార్యదర్శి శివపురం భాస్కర్లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టూ టౌన్ బైపాస్ లోని వారి కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి నేతల వల్ల స్వాతంత్రం సిద్ధించి , అందుకుంటున్నామన్నారు. భారతదేశ అభివృద్ధిలో వివిధ రకాల వర్తకుల పాత్ర కూడా ఉందన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గాజులపల్లె సుధాకర్, జాయింట్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, సభ్యులు మండ్ల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగాలను వృధా కానీయరాదు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15 ప్రభాత వార్త :

డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ హైస్కూల్ నందు జాతీయ పతాకం ఆవిష్కరణ, పట్టణంలోని గాంధీ, సుభాష్ చంద్ర బోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికులు, మాజీ సైనికులు, వీర వనితలు మరియు పట్టన ప్రజలకు 79 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా వున్నాము అంటే స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎ పి పీరయ్య, జనరల్ సెక్రటరీ మరియు ట్రెజరర్ కే సాంబ శివారెడ్డి, సెక్రటరీ పి శంకర రెడ్డి, అడ్వయజర్స్ నెల్సన్, ఎల్లయ్య, మెంబర్స్ డి దస్తగిరి, డి మోహన్, యన్ హుసేన్ వలీ, సింగం శివారెడ్డి, మాజీ సైనికులు, వీర నారీ మణులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు

మదనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :

పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వాడవాడ మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ సమరయోధుల పుణ్యఫలమే స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తిని అలవర్చుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, వైస్ ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, ఈద్గా, విజయభారతి హైస్కూల్, ఇండియన్ యూనియన్ క్లబ్, మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట, బిటి కళాశాల నందు, మదరస, జడ్పిహైస్కూల్లో జెండావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి జాతీయజెండాను ఎగురవేసి వందన సమర్పన చేసి గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి మహేంద్ర జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం, వెలుగు ప్రత్యేక పాఠశాలలో తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. జ్ఞానాంబిక కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విజయభారతి స్కూల్‌లో కరస్పాండెంట్ సేతు జెండాను ఎగురవేశారు. కురవంక సచివాలయంలో సర్పంచ్ పసుపులేటి చలపతి జాతీయజెండాను ఆవిష్కరించారు.



# ఎందరో త్యాగధనుల పోరాటంతోనే స్వాతంత్రం





రాజంపేట, ఆగస్టు15 ప్రభాతవార్త

ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని అలాంటి మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన పేర్కొన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె ఎన్సిసి క్యాడెట్లు, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిష్ కాలం నుంచి భారతావనికి విముక్తి లభించి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా స్వతంత్రం కోసం వీరులను ఇచ్చిందని వారిని వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదాన్నారు. రాజంపేట ప్రాంతం నుంచి కూడా ఎర్రగుడి ఆదినారాయణ రెడ్డి కూడా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీధర్ రావు, తాసిల్దార్ పీర్ మున్ని,సి సి కిరణ్ కుమార్ లతోపాటు రాజంపేట డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన తాసిల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య వేడుకల్లో పూర్వ విద్యా విద్యార్థి న్యాయమూర్తిగా మారి ముఖ్యఅతిది

: రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ స్థానిక కోర్టు సముదాయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నారపురెడ్డిపల్లి లోని జవహర్ నవోదయ విద్యాలయంలో స్వాతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవోదయ విద్యాలయం లేని ప్రవీణ్ కుమార్ విద్యను అభ్యసించారు. ఇక్కడే ముఖ్యఅతిథిగా పాల్గొని తన గత స్మృతులను నెమరు వేసుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ పీర్ మున్ని జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాడవాడలా స్వాతంత్ర వేడుకల సందర్భంగా మువ్వన్నెలజెండా రెపరెపలాడింది.





ప్రశంసా పత్రం అందుకుంటున్న Rdo సీసీ.. సంబేపల్లి SI

# సూపర్ సిక్స్ పథకాలలో సూపర్ హిట్ స్త్రీ శక్తి పథకం

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు





రాజంపేట, ఆగస్టు15 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో సూపర్ హిట్ పథకం స్త్రీ శక్తి పథకమని, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. శుక్రవారం రాజంపేట ఆర్టీసీ డిపో లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించే స్త్రీ శక్తి పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మహిళతో కలిసి కొద్ది దూరం ప్రయాణించారు. మహిళలకు పథకం గురించి వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వరం లాంటిదని అన్నారు.ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తూ రైట్ రైట్ అంటూ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి గా నిలిచారని కొనియాడారు. మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాల కింద చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీపం 2 పథకాన్ని ప్రవేశ పెట్టి సంవత్సరానికి మూడు సీలిండర్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రతి మహిళను లక్షలాదికారులు చేయాలని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ 3 వేలు ఉండేదని కానీ తెలుగు దేశం ప్రభుతం 4వేలు ఫింఛన్ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు ఉండగా ఉండాలని ఆయన సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భావన, తాసిల్దార్ పీర్ మున్ని, ఆర్టీసీ డిపో మేనేజర్ రమణయ్య, సీనియర్ అధికారి కృష్ణమూర్తి, టిడిపి నాయకులు డాక్టర్ పారా సుబ్బారాయుడు, గన్నేసుబ్బనరసయ్య, పొందూరు కొండయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, డి.వాణి రాజు ,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నమాట....నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్సీ



పులివెందుల, ఆగస్ట్ 15, ప్రభాత వార్త:

అన్న మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని సాధారణ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలోని సూపర్ సిక్స్ పథకాలలో మరో పథకం అమలు చేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్రీ శక్తి పథకం ను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పులివెందుల ఆర్టిసి బస్టాండ్ నందు మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, డి యం రామకృష్ణ , ఎస్టిఐ కుల్లాయప్పలు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మరో కీలకమైన అడుగు వేసిందనీ మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ తూగుట్ల రాఘవ రెడ్డి డిపో మేనేజర్ ఎమ్.రామకృష్ణ, పి కులాయప్ప, గోపాల్ రెడ్డి , రమణా రెడ్డి, బొజ్జా మైసూరారా రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమరి మహేష్, వెన్నపూస విష్ణువర్ధన్ రెడ్డి,వెన్నపూస ప్రతాప్ రెడ్డి గంగయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ యూనియన్ నాయకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా దేశాన్ని తీర్చిదిద్దిన మోడీ

పులివెందుల, ఆగస్ట్ 15, ప్రభాత వార్త:

ప్రపంచంలోనే భారత దేశాన్ని నరేంద్ర మోదీ నాయకత్వంలో 4వ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దారని మరో మూడు సంవత్సరాలలో 3 వ స్థానం సాధిస్తుందనీ, ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం ఈ స్వాతంత్రం అని పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారంలోఇచ్చిన హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఇంచార్జి బిటెక్ రవి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బిటెక్ రవి మువ్వన్నెల జెండా ఆవిష్కరణ అనంతరం గౌరవ వందనం స్వీకరించి జాతీయ గీతాన్ని ఆలపించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం ఈనాడు మనం అనుభవిస్తు న్న స్వాతంత్రం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలలు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మదనపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త :

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఆర్టీసి డిపో ప్రాంగణంలో ఎమ్మెల్యే తొలుత జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణితో కలసి ఎమ్మెల్యే ఆర్టీసి డిపో లో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటు మహిళలకు ఉచిత బస్సురవాణా సౌకర్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేర్చుతున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏడాదన్నర కూటమి పాలనలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యంతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసి వన్,టు డిపోల ఈయు యూనియన్‌ల గౌరవ అధ్యక్షులు నాగూర్‌వల్లి(షోయాప్‌శీన), వన్ డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి, టూ డిపో మేనేజర్, టిడిపి నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్‌లు

## నేడు జెట్టివారిపల్లెలో కృష్ణాష్టమి వేడుకలు

పెనగలూరు ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని కోమంత రాజపురం పంచాయతీ పరిధిలో గల జట్టువారిపల్లి సమీపాన నాగలేసు గుట్టపై వెలసిన నారాయణ ఆశ్రమంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నట్లు ఆశ్రమ ధర్మకర్త లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల దాకా హోమగుండ కార్యక్రమం మధ్యాహ్నం వరకు ఆధ్యాత్మిక ప్రవచనాలు మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహింపబడతాయని ఆయన తెలిపారు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వాడ వాడలా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

పులివెందుల, ఆగస్ట్ 15, ప్రభాత వార్త

పులివెందులలో వాడ వాడలా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. పట్టణంలోని అహోబిలాపురం జిల్లా జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి , మినీ సెక్రటేరియట్ లో ఆర్డీవో చిన్నయ,టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి మురళి నాయక్, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లో సిఐలు చాంద్ భాషా , వెంకటరమణలు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ మూర్తి, ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యార్థిని విద్యార్థులు జెండాను ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో , లయోలా ,చైతన్య డిగ్రీ కళాశాలలలో , ఆహార విజ్ఞాన వైజ్ఞానిక సాంకేతిక ఫుడ్ అండ్ సైన్స్ కళాశాల, జేఎన్టీయూ కళాశాలలలో ఆయా ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. అహోబిలాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర వేడుకలు జరుగుతున్న సందర్భంలో జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో బందోబస్తు కోసం వచ్చిన అక్కడున్న పోలీసులు బండల మీద కూర్చుని లేవకుండా ఉండడంతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పోలీసు వ్యవహార శైలిపై మండిపడ్డారు.



## స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు ఆగస్టు 15 ప్రభాతవార్త

గత ఎన్నికల హామీల లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న శ్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు పథకంను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ప్రారంభించారు శుక్రవారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గత ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే కొన్నిటిని అమలు చేశారని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు ఆగస్టు 15న మహిళా సాధికారత దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా నిత్యం తప్పక పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇంతటి మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల రాఘవరెడ్డి ఇవి సుధాకర్ రెడ్డి వీఎస్ ముక్తియార్ నల్ల బోతుల నాగరాజు మండ్ల మల్లికార్జునరావు మార్తల గురువి రెడ్డి వంగల నారాయణరెడ్డి కామిశెట్టి బాబు మీగడ చంద్రశేఖర్ రెడ్డి తలారి పుల్లయ్య కాచన శ్రీనివాస్ రెడ్డి రాజువారి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



చాపాడు. ఆగష్టు 15. ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా శుక్రవారం79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ ఎందరో వీరుల త్యాగఫలం నేటి స్వాతంత్ర దినం అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ రమా కుమారి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. పోలీస్ స్టేషన్ యందు ఎస్సై చిన్న పెద్దయ్య, గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి శివశంకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత జాతీయ జెండా ఎగురవేశారు. చిన్న గురువలూరు స్వామి వివేకానంద విద్యానికేతన్ నందు కరస్పాండెంట్. బి. నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## పీలేరులో స్త్రీ శక్తి బస్సు సర్వీసులు ప్రారంభం

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు, అగస్టు 15 ప్రభాతవార్త;

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం ఎమ్మెల్యే స్త్రీ శక్తి ఉచిత బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాదికి రూ.2 వేల కోట్లు భరించి అందించిన ఉచిత ప్రయాణ కానుకను అవసరమైనప్పుడు వినియోగించు కోవాలన్నారు. అనంతరం ఆయన రెండు బస్సు సర్వీసులను (ఎక్స్ ప్రెస్ , పల్లె వెలుగు) ప్రారంభించి మహిళలకు టికెట్లు అందజేశారు. స్త్రీశక్తి సర్వీసులు ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘ నాయక లు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జంగం కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్, డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ, పీలేరు డీఎం నిర్మల, ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు యల్లెల రెడ్డప్ప రెడ్డి, ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు అమరనాథరెడ్డి, కోటపల్లె శ్రీనాథరెడ్డి, టీడీపీ నేతలు కోటపల్లె బాబు, మల్లెల రెడ్డిబాషా, శ్రీకాంత్ రెడ్డి, నల్లారి రియాజ్, ఖాజా, పురం రెడ్డమ్మ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## మహనుభావుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం

పులివెందుల, ఆగస్ట్ 15, ప్రభాత వార్త:

మహనుభావుల త్యాగ ఫలమే మనకు లభించిన స్వాతంత్ర్యం అని విద్యాధరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దాసరి భాను ప్రకాష్ అన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి అనంతరం మనకు స్వాతంత్ర్యం వచ్చి79 సంవత్సరాలు అవుతుందని ఎందరో స్వాతంత్ర సమరయోధులు బ్రిటీస్ వాళ్ళతో పోరాడి మన దేశానికి స్వాతంత్రం తెచ్చారని ,ఈ రోజు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే దానికి కారణం మన స్వాతంత్ర్య సమర యోధుల పుణ్యఫలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



